
PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 103 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 11 ఏప్రిల్ 2025

## బీరప్ప గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్రమోదీ



- ●సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్
- ●విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం
- ●యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపనలో రేవంత్
- ●ఆలోచన చేస్తున్నామన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

### తెలంగాణలో పిడుగుపాటుకు
# ఇద్దరు మృతి



**హైదరాబాద్,10(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం వర్షం బీభత్సం సృష్టించింది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వర్షం కూడా కురిసింది. అయితే భారీ వర్షం ధాటికి పలు ప్రాంతాల్లో పిడుగులు కూడా పడ్డాయి. రెండు వేర్వేరు ప్రాంతాల్లో పిడుగులు పడటంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. సంగారెడ్డి జిల్లాలో ఓ కళాశాల విద్యార్థి పిడుగుపాటు-కు మరణించాడు. కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి వివరాలు 2లో

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం...

**హైదరాబాద్,10(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ విద్యా విధానంలో ప్రాథమిక స్థాయిల్లోనే అస్పష్టత ఉన్నదని గమనించి, ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేసినట్టు వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా గతేడాది శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపిఎస్)ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైదరాబాద్ మంచిరేవులలో ఏర్పాటు చేసిన పోలీస్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. విద్య, ఉద్యోగం, ఆరోగ్యం ప్రజా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతలు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా అన్నారు. తరగతి గదులను బలంగా నిర్మించినప్పుడే ఈ దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ప్రజలు మాకిచ్చిన అధికారం ప్రజలకు ఉపయోగపడాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలన్నారు. యంగ్ ఇండియా మా బ్రాండ్ అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ బేసిక్ ఎడ్యుకేషన్‌లో విధానంలోనే చిన్న అస్పష్టత ఉన్నదని నిపుణులతో ఎడ్యుకేషన్ కమిషన్ వేశాం అన్నారు. నిపుణులతో చర్చించాం అని, ప్రభుత్వ బడుల్లో ప్రీస్కూల్ విధానం ప్రవేశపెట్టాలని ఆలోచన చేశాం అన్నారు. ప్రైవేటు స్కూళ్లల్లో ఎలాగైతే పిల్లలకు రవాణా సౌకర్యం ఉంటుందో అదే తరహాలో నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచితంగా రవాణా సదుపాయాలు కల్పించి వారికి ఉత్తమమైన ప్లే స్కూల్ విద్యను అందించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో 29 వేల వివరాలు 2లో

# కూకట్‌పల్లిలో అగ్నిప్రమాదం..

- భారీగా ఆస్తి నష్టం



**హైదరాబాద్,10(పీసీడబ్ల్యూ న్యూస్):** కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. గురువారం తెల్లవారుజామున కాపర్ రీసైక్లింగ్ యూనిట్‌లో అగ్ని ప్రమాదం సంభవించగా.. స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం వివరాలు 2లో

### కాంగ్రెస్ అంటేనే కబ్జాలు....
# కక్ష సాధింపులు

- నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కెటిఆర్



**హైదరాబాద్,10(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నా లేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించ కుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని వివరాలు 2లో

# మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది: మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,10(పీసీడబ్ల్యూ న్యూస్):** కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. దేశానికి జ్యోతిబాపులే అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపు మాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహోన్నత మైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహోన్నతుడాయన.కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా పాలన వివరాలు 2లో



### తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా
# బిజెపిదే అధికారం

- రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతాం
- బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్

**హైదరాబాద్,10(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం అని, రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతామని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారం రావడం అనేది తమ వివరాలు 2లో

### తెలంగాణ పల్లెలకు చేరువగా
# ఇంటర్నెట్

- ప్రతి ఇంటికీ సాంకేతికత చేరాలన్నదే లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధార్ బాబు వెల్లడి



### మరో మూడ్రోజుల పాటు
# ఉరుములతో వర్షం

- హైదరాబాద్‌లోపలు చోట్ల ఈదురుగాలుల వర్షం
- అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి సూచన



**హైదరాబాద్,10(పీసీడబ్ల్యూ న్యూస్):** హైద రాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు వివరాలు 2లో

# నేడు దుస్తుల పరిశ్రమను ప్రారంభించనున్న మంత్రులు...

- సిరిసిల్లలోని పెద్దూరు అపేరెల్ పార్కులో రూ.102 కోట్లతో ఏర్పాటు



**సిరిసిల్ల,10(పీసీడబ్ల్యూ న్యూస్):** సిరిసిల్లలోని పెద్దూరు ఆపేరెల్ పార్క్ లో రూ.102 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక దుస్తుల పరిశ్రమను వ్యవసాయ, జౌళి, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటీ, పరిశ్రమల మంత్రి డి.శ్రీధర్ బాబులు శుక్రవారం ప్రారంభిస్తారు. పారంభ కార్యక్రమం ఏర్పాట్ల గురించి గురువారం సచివాలయంలో ఆ శాఖ వివరాలు 2లో

## తెలంగాణలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

చెందిన సంతోష్ కాలేజీకి వెళ్లి వస్తుండగా.. భారీ వర్షం పడటంతో చెట్టు- కిందకు వెళ్లాడు. చెట్టు- కింద ఉన్న సమయంలో పిడుగుపడి సంతోష్ మృతి చెందాడు. మరోవైపు నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ఆములూరులో చిన్న రాములు అనే వ్యక్తి పిడుగుపాటు-కు మృతి చెందాడు. పొలంలో గొర్రెలు కాస్తుండగా.. పిడుగుపడటంతో రాములు మరణించాడు.

## కూకట్‌పల్లిలో అగ్ని ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. వెంటనే ఘటనస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బ ంది మూడు ఫైర్ ఇంజిన్లు, 10 వాటర్ ట్యాంకులతో మంట లను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో రూ.కోటి విలువైన కాపర్ తుక్కు దహనమైంది. అంతేకాక.. ఈ ప్రమాదం కారణంగా పక్కనే ఉన్న 'డాకన్ సీ' అనే కంపెనీలో రూ.కోటి విలువైన ముడి సరుకు, యంత్ర సామాగ్రి దెబ్బతిన్నాయి.

## కాంగ్రెస్ అంటేనే కబ్జాలు.... కక్షసాధింపులు

(మొదటి పేజీ తరువాయి)

పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ద దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ద నిర్మాణాల మీద లేదా! ?అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మావోయిస్టుల చర్యలను సహించం

### - ములుగు ఎస్పీ ఘాటు హెచ్చరిక

**ములుగు,ఏప్రిల్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజల్లో భయం కలిగించే ప్రయత్నాల్లో భాగంగా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడుతున్న మావోయిస్టులకు జిల్లా ఎస్పీ ఘాటు హెచ్చరిక చేశారు. సరైన మార్గం కాదని స్పష్టం చేశారు. ములుగు జిల్లా కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టులు బాంబులు పెట్టినట్టు- మంగళవారం ఓ లేఖ ద్వారా ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ లేఖపై ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ స్పందించారు. అడవుల్లో నివసిస్తూ తమ జీవనోపాధిని సాగిస్తున్న ఆదివాసీలపై ఈ విధమైన బెదిరింపులు న్యాయసమ్మతం కావని ఎస్పీ చెప్పారు. అడవి ఉత్పత్తులపై ఆధారపడే ఆదివాసుల జీవనశైలి కాపాడాల్సిన అవసరం ఉందని, బాంబుల పేరిట వారిని భయభ్రాంతులకు గురిచేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు- తెలిపారు. ఇలాంటి చర్యలు కేవలం వారి జీవనోపాధినే కాదు, సమాజ శాంతియుత వాతావరణాన్నీ ప్రభావితం చేస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. మావోయిస్టుల బెదిరింపులకు భయపడాల్సిన అవసరం ప్రజలకెందుకోదని, ములుగు పోలీసులు ప్రజలకీ పూర్తి భద్రత కల్పించే బాధ్యత తీసుకుంటారని హామీ ఇచ్చారు. అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్లను ముమ్మరం చేసినట్టు వెల్లడించిన ఎస్పీ, మావోయిస్టులకు సహకరించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోబోతున్నామని హెచ్చరించారు. చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ఆదివాసుల సంక్షేమం కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుండి పని చేస్తారని, వారి హక్కులు, భద్రతను కాపాడేందుకు తాము నిరంతరం సిద్ధంగా ఉన్నామని ఎస్పీ శబరీష్ తెలిపారు.

## వ్యభిచార గృహాలతో సంబంధం

### - భారత సంతతి సిఇవో అరెస్ట్

**వాషింగ్టన్, 10(పీసీడబ్ల్యూ న్యూస్):** అమెరికాలో వ్యభిచార గృహాలతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో భారత సంతతి సీఈఓ అనురాగ్ బాజ్‌పాయ్ అరెస్టయ్యారు. క్లీన్ వాటర్ స్టార్టప్ గ్రేడియంట్ సీఈఓగా పనిచేస్తోన్న అనురాగ్ బాజ్‌పాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు న్యూయార్క్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ వ్యభిచార గృహాల్లో గడిపి, ఎక్కువ మొత్తంలో చెల్లించిన వారిజాబితాలో ఆయన పేరు కూడా ఉందని బోస్టన్ ఏరియా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఉన్నట్లు పేర్కొంది. వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చెందిన ప్రత్యేక గ్రూప్‌లో అనురాగ్ పేరు ఉందని విచారణాధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తమ బాస్ పేరు ఉండటంతో గ్రేడియంట్ సంస్థ సిబ్బంది ఆందోళన వ్యక్తంచేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే సంస్థ మాత్రం అనురాగ్‌కు మద్దతు ప్రకటించడంతో పాటు- న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని వ్యక్తంచేసింది. బోస్టన్‌లో గ్రేడియంట్ సంస్థను స్థాపించిన వారిలో అనురాగ్ ఒకరు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఆయన.. 2006లో యూనివర్సిటీ- ఆఫ్ మిస్సోరి- కొలంబియా నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ స్కూళ్లు ఉంటే, వాటిల్లో 18.50 లక్షల మంది పిల్లలు చదువుతున్నారన్నారు. ప్రైవేటులో 11,500 స్కూళ్లు ఉంటే వాటిల్లో 30 లక్షల మంది విద్యార్థులున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ క్వాలిఫికేషన్స్ ఉన్న వారు పని చేస్తున్నప్పటికీ విద్యార్థులు చేరడం లేదంటే మన విధానంలోనే లోపం ఎక్కడుందో ఆలోచన చేశాం అన్నారు. 5 సం.ల వయసు ఉంటేనే ప్రభుత్వ స్కూళ్లకు పంపాలన్న నిబంధన ఉందన్నారు. అదే ప్రైవేటు స్కూళ్లల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ అంటూ విధానం ఉండటంతో తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారన్నారు. మూడేళ్లు ప్రైవేటు స్కూళ్లల్లో చదివించి ఒకటవ తరగతికి ప్రభుత్వ స్కూళ్లకు ఎవరూ మార్చడం లేదన్నారు. విధి నిర్వహణలో కాలం గడుపుతూ కుటుంబాలకు సమయం ఇవ్వలేక, పిల్లల చదువులపై సరైన దృష్టిని సారించలేక వారు ఎలా చదువుకుంటున్నారో తెలియక ఆందోళన పడుతున్న పోలీసు సిబ్బందికి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఒక మంచి అవకాశం అన్నారు. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు కాకీ డ్రెస్ వేసుకునే ప్రతి పోలీసుకు ఈ స్కూల్ అత్యంత ప్రాముఖ్యమైనదన్నారు. పోలీసు సిబ్బంది ఆలోచన, వారిలోని ఆవేదనపై నాకు ఒక స్పష్టమైన అవగాహన ఉందన్నారు. గతంలో పాలించిన ముఖ్యమంత్రులకు ఒక్కో అంశంపై ఒక్కొక్కరు ప్రాధాన్యతగా ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసినట్టే యంగ్ ఇండియా అన్నది మా బ్రాండ్ అన్నారు. పెద్ద పెద్ద సంస్థల భాగస్వామ్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం అన్నారు. వైఐఎస్ యూ తో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ మొదలు పెట్టుకున్నాం అన్నారు. మాస్టర్స్ చేయడానికి వీలు కల్పించాలన్న ఉద్దేశంతో స్కిల్స్ యూనివర్సిటీలో డిగ్రీని కూడా ప్రవేశపెట్టాం అన్నారు. ఆ వర్సిటీలో మొదటి బ్యాచ్‌కు నూటికి నూరు శాతం ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఇదే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ విషయంలో కూడా 58 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చేపట్టాం అన్నారు. ఆర్మీ స్కూల్, సైనిక్ స్కూల్, డిఫెన్స్ అకాడమీ అంటూ రకరకాల బ్రాండింగ్‌తో గొప్ప గొప్ప స్కూళ్లు ఉన్నట్టుగానే సమాజంలో నిత్యం సేవలు అందిస్తున్న పోలీసు కుటుంబాల పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో పోలీసు స్కూలును ప్రారంభించాం అన్నారు. పోలీసు స్కూల్‌లో చదివామన్న ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకోవడానికి ఈ స్కూల్ ను తీర్చిదిద్దాలన్నారు. అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ముఖ్యమంత్రిగా నేను మీతో ఉంటా అన్నారు. నిధులు, అనుమతులు ఏం కావాలన్నా ఇబ్బంది రాదని మాట ఇస్తున్నా అన్నారు. కేజీ నుంచి పీజీ వరకు మీ స్కూల్‌ను మీరు తీర్చిదిద్దుకోండని చెప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఎన్నో కంపెనీలకు పోలీసులు రక్షణ కల్పిస్తూనే ఉన్నారన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆ సంస్థలు కొన్ని నిధులను అందించాల్సిన బాధ్యత ఉంది. పోలీస్ స్కూల్‌కు వంద కోట్లతో కార్పస్ ఫండ్ ఉండే విధంగా ఆలోచనలు చేయండని, అందుకు అవసరమైన సహకాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. తక్కువ సమయంలో మంచి క్యాంపస్‌ను తయారు చేసినందుకు అభినందనలు తెలిపారు. పోలీసు కుటుంబాల పిల్లలు వీలైనంత మందిని ఇక్కడ చదివించుకోండని అన్నారు. వారికి ఇంకా మెరుగైన వసతులు ఏర్పాటు చేయడంపై ఆలోచన చేద్దాం అన్నారు. విద్య విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దు, మీ పిల్లల్లో స్ఫూర్తిని నింపండని ముఖ్య మంత్రి చెప్పారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లోక్‌సభ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ డీజీపీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్, యంగ్ ఇండియా పోలీస్ అకాడమీ, స్కూల్ ఇంచార్జ్ సీవీ ఆనంద్, గ్రేహౌండ్స్ అదనపు డీజీ స్టీఫెన్ రవీంద్ర, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నేతల చేతుల్లోనే ఉందని, నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కర్షప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా.. నీ బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఎ రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు.. తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల చేతిలోనే ఉందన్న ఎంపీ.. ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓ బచ్చా అని.. అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు.

## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

(మొదటి పేజీ తరువాయి)

ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు- ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్‌ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదురుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు- వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్‌ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040-2111-1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ- కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.



## మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది: మంత్రి పొన్నం ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం జ్యోతి బాపులే ను స్మరించుకుంటూ ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యా కు ఇచ్చిన ప్రాధాన్యత తో వెనబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళు న్నాయి. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసుకున్నామని వెల్లడించారు. బీసీలకు 42% రాజకీయ విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు పెంచడానికి చట్టం చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలతో ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్

- ప్రతి ఇంటికీ సాకేతికత చేరాలన్నదే లక్ష్యం
- ఐటిశాఖ మంత్రిశ్రీధార్ బాబు వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఐటిశాఖ మంత్రిశ్రీధార్ బాబు అన్నారు. చివరి గ్రామం, చివరి ఇంటి వరకు ఫైబర్ కనెక్టివిటీ చేర్చే పనిలో ఉన్నామని చెప్పారు. పేద, మధ్యతరగతి, పెద్ద తరగతి ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే మా ధ్యేయం అని అన్నారు. ఫింగర్‌టిప్‌లో సమాచారం ఉండేలా సాంకేతిక వనరులు అందిస్తున్నాం. ఇవన్నీ అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వచ్చే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని అన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా నడుస్తోంది. అక్కడ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో స్మార్ట్ టీవీ ద్వారా టెలిఫోన్, కంప్యూటర్ సదుపాయాలు లభించేలా తయారు చేస్తున్నారని, ఇది విద్య, సమాచారం పరంగా ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారనుందని వివరించారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 43,000 కిలోమీటర్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు- చేస్తున్నాం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుందని మంత్రి చెప్పారు. అంతేకాకుండా.. '2013లో ప్రభుత్వం ఇ÷ూకర ద్వారా గ్రామాల్లో ఫైబర్ నెట్‌వర్క్ ఇవ్వాలని ప్రారంభించింది. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం దీన్ని కొనసాగించింది. ఇప్పుడు మేము దీనిని పూర్తిగా పూర్తి చేయబోతున్నాం. మా ప్రభుత్వానికి సంవత్సరం నాలుగు నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో, మిగిలిన 40 శాతం పనులు పూర్తి చేశాం. మిగిలినవన్నీ సమయానుకూలంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

## నేడు దుస్తుల పరిశ్రమను ప్రారంభించనున్న మంత్రులు...

(మొదటి పేజీ తరువాయి)

ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ఇతర అధికారులతో మంత్రులు సమీక్ష జరిపారు.అంతంత మాత్రం ఆదాయంతో ఇబ్బంది పడుతున్న బీడీలు చుట్టే మహిళలు, పద్మశాలి సామాజిక వర్గం వారికి కుట్టు పనిలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారన్నారు. పారిశ్రామిక షెడ్లు, విద్యుత్ సరఫరా లాంటి మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించగా బెంగళూరుకు చెందిన టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ రూ.40 కోట్లతో యంత్రాలను ఏర్పాటు చేసి పరిశ్రమను ఏర్పాటు చేసిందన్నారు. ఇక్కడ రూపొం చిన దుస్తులను 'టెక్స్ పోర్ట్' వంద శాతం ఎగుమతి చేస్తుందన్నారు. ఏటా రూ.300 కోట్ల విలువైన దుస్తులను టామీ హిల్ఫిగర్, రాబర్ట్ గ్రాహం, వ్యాన్స్, మైఖేల్ కోర్స్ లాంటి అంతర్జాతీయ బ్రాండ్లకు సరఫరా చేస్తుందన్నారు. ఏటా 70 లక్షల పీస్ లు తయారు అవుతాయన్నారు. ప్రస్తుతం వెయ్యి కుట్టు మిషన్లను ఏర్పాటు చేసి రెండు షిఫ్టుల్లో 1600 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తారన్నారు. మరో 3 ఏళ్లలో ఇంకో 2000 కి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయన్నారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు ఉద్యోగాలు పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేస్తారన్నారు. 1.73 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీజీఐఐసీ బిల్ట్ టు సూట్ యూనిట్ ను నిర్మించిందన్నారు. దీనికి రూ.62 కోట్ల వ్యయం అయ్యిందన్నారు.



# బీరప్ప గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ, ఏప్రిల్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి , అక్కమహంకాళి దేవాలయ నిర్మాణానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ భూమి పూజ చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి నెల్లుట్ల గ్రామ కురుమ కులస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ.. నమ్మకానికి, విశ్వసానికి, కష్టపడి పనిచేసే గుణానికి కురుమ కులస్తులు మారు పేరుగా నిలుస్తారని అన్నారు. నెల్లుట్ల గ్రామంలో అత్యంత భక్తి శ్రద్ధలతో బీరప్ప గుడి నిర్మాణానికి భూమి పూజ చేసుకున్న సందర్భంగా కురుమ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కురుమ కులస్తులు విద్యా పరంగా, రాజకీయంగా మరింత ఎదగాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్‌లో రాజకీయంగా ఎదగాలని, ప్రజలలో ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారిని తప్పకుండా ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. బీరప్ప గుడి పక్కనే కురుమ కులస్తులకు 20లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏడాది లోపు కమ్యూనిటీ హాల్ నిర్మించి మీకు అందిస్తానని హామీ ఇచ్చారు. కురుమ కులస్తులు రాజకీయాలు పక్కన పెట్టి అందరూ ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా, మండల స్థాయి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కురుమ కులస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారులతో కలసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య





**హన్మకొండ, ఏప్రిల్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తన పుట్టినరోజు వేడుకలను మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి జరుపుకున్నారు. కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యాంగ చిన్నారులు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. దివ్యాంగ చిన్నారులతో కొంత సమయం గడిపిన ఎంపీ వారి యోగక్షేమాలను, వారు ఏం చదువుతున్నారు, ఎందులో ప్రతిభ కలిగి ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించారు. ప్రతి ఏడాది తన పుట్టినరోజు వేడుకలను మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి: కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ, ఏప్రిల్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో పలుచోట్ల ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు మూడు రోజుల్లో గా ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లు, తదితర అంశాలను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో అన్ని కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గన్ని సంచుల కొరత, ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాహనాలను తీసుకవెళ్ళండి: పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ, ఏప్రిల్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ఘటనల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులకు అప్పగించడానికి నిర్ణయించినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను హనుమకొండ భీమారం, సి.ఆర్ పి. ఎఫ్ కేంద్రంలో భద్రపర్చారు. వాటిని పోలీస్ స్టేషన్ల వారిగా గుర్తించి సబంధిత వాహన యజమానులకు నోటీసులు కూడా పంపారు. తగిన ఆధారాలతో వచ్చిన యజమానులకు వాహ నాలను తిరిగి అంద జేయనున్నారు. మరింత సమాచారం కోసం సెల్ నంబర్లు 8712685143, 8712685158, 8712584557 యజమానులు సంప్రదించాలని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్రమోదీ





**హనుమకొండ, ఏప్రిల్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుట్టిన రోజు సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మీకు హృదయపూర్వక పుట్టినరోజుకు శుభాకాంక్షలు. మీరు ఆయురారోగ్యాలతో, సంతృప్తికరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నాను. అమృత్ కాల్ యొక్క ఈ యుగంలో వేగంగా అడుగులు వేస్తూ, అభివృద్ధి చెందిన, సంపన్నమైన, సమ్మిళిత భారతదేశాన్ని సృష్టించడానికి మేము ప్రయత్నిస్తున్నాము. దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చడంలో మీ నిరంతర ప్రయత్నాలు కీలక పాత్ర పోషిస్తాయని నేను విశ్వసిస్తున్నాను.మీ జీవితం ఆనందం, శాంతి మరియు శ్రేయస్సుతో నిండి ఉండాలని కోరుకుంటూ మరోసారి మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కి విషెస్ తెలిపారు. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**● సన్న వడ్లకు MSPతో పాటు 500 బోనస్ ● దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ.. ● రైతు భరోసా తో పాటు సన్నాలకు రూ. 500బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**







**హనుమకొండ, ఏప్రిల్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులు క్షేమంగా ఉండాలి... రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు రూ. 500రూపాయల బోనస్ అందించి రైతు పక్షపాతి ప్రభుత్వంగా నిలిచిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐ.కే.పీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు రైతు భరోసా అందిస్తూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు రూ. 500 రూపాయల బోనస్ అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా, కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణ జ్యువెలర్స్ పూర్ణాచారి ఆధ్వర్యంలో

# చలివేంద్రం ఏర్పాటు










**పరకాల, ఏప్రిల్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల ఏప్రిల్ 10 పరకాల పట్టణంలోని అంగడి బజార్లో పూర్ణ జ్యువెలర్స్ బెజ్జంకి పూర్ణ చారి తొమ్మిదో వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి మానవత్వం చాటారు. గురువారం చలివేంద్రం ప్రారంభోత్సవ ఈ కార్యక్రమానికి పరకాల శ్రీ కుంకుమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరకాల వాస్తవ్యులు తొమ్మిదో వార్డు మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి పూర్ణ జువెలర్స్ ఆధ్వర్యంలో అంగడి బజార్ కూరగాయల మార్కెట్ గల్లీలో సొంత ఖర్చులతో మండుటెండలో ఎండాకాలం పరకాల వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చే సదుద్దేశంతో చల్లటి నీటిని ప్రజలకు అందించాలని ప్రజలకు తన వంతు సేవ చెయ్యాలనే సేవా దృక్పథంతో చలివేంద్రమును ప్రారంభించడం ఆనందదాయకమని మును ముందు మరెన్నో ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు తన వంతు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగ బండి జ్ఞానానందం , వెనిశెట్టి శ్యామ్ , పూలమాటి సదానందం నూక సురేష్ , కేశవ రెడ్డి , కానుగుల గోపి రాజు శివ రమేష్ , అభిలాష్ , వెంకటేశ్వర్లు , రామకృష్ణ , బాలకృష్ణ సూర్య ప్రకాష్ బిక్షపతి , సిద్దు , తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టులకు ఘన సన్మానం

**● నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ హరిబాబు**





**నర్సంపేట, ఏప్రిల్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా కమిటిలో నూతనంగా ఎన్నికైన నర్సంపేట డివిజన్ కు చెందిన టీయుడబ్ల్యూజె ఐజెయు జర్నలిస్టులు వరంగల్ జిల్లా కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు మహాదేవుని జగదీష్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాస్ గౌడ్, శీలం రమేష్,కంచర్ల కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, పల్లెల్ల సోమేశ్వర్ రావు లను నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్శాఖమూరి హరిబాబు లు మార్కెట్కమిటి కార్యాలయంలో శాలవాలతో ఘనంగా సన్మానించారు.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో పాల్గొనండి

**● మీ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వండి ● ఒక ప్రకటన ద్వారా తెలియపరిచిన తోరూర్ డిఎం పద్మావతి**




**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్ డిపోలో నేడు డైల్ యువర్ డిఎం కార్యక్రమంలో పాల్గొనండి. మీ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వండి.ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తొర్రూర్ డిపో మేనేజర్ వి. పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయారూట్లలోని బస్సుల గురించి మరియు బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయగలరు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి మీ యొక్క విలువైన సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించగలరని తెలియజేశారు. మీరు చేయవలసిన ఫోన్ నెంబర్9959226053 డిపో మేనేజర్ తోరూర్ .

# నేడు వరంగల్‌లో జాబ్ మేళా

**- నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి**

**- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపు**



**హనుమకొండ, ఏప్రిల్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో జాబ్ మేళా నేడు(శుక్రవారం) జరగనుంది. వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. ఈ మేరకు మంత్రి సురేఖ గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టరులో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. శుక్రవారం ఉదయం 9:30 గంటల నుండి వరంగల్ లోని ఎంకే నాయుడు హొటల్స్, కన్వెన్షన్ లో ప్రారంభం అవుతుందని మంత్రి గుర్తు చేశారు.

## శంకరపట్నంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...







**శంకరపట్నం,ఏప్రిల్10(పీసీడబ్ల్యూ న్యూస్):** శంకరపట్నం మండల కేంద్రంలోని మాధవ సాయి గార్డెన్స్ లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.మండలానికి చెందిన 50 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 11,56,500 రూపాయల విలువ గల చెక్కులతోపాటు 132 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందించే సహాయాలతో లబ్ధిపొందాలన్నారు.శంకరపట్నం మండల తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణప్రసాద్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కె.పద్మ, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, కేశవపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు సదానందంతోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం...





**కరీంనగర్,ఏప్రిల్10(పీసీడబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సుభాష్ నగర్ మెయిన్ రోడ్డులో గల హనుమాన్ టెంపుల్ నుండి పాదయాత్ర ప్రారంభమై 1,2,20,23 డివిజన్ల మీదుగా రెడ్డి గార్డెన్ వరకు కొనసాగింది.ఈ పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి వంద సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ అధ్యక్షుడిగా ఉండి స్వాతంత్ర్య పోరాటం చేసిన సంగతి ఈ తరానికి తెలుపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.డా.బాబా సాహెబ్ అంబేడ్కర్, భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ పాదయాత్ర లో నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్,తాజా మాజీ కార్పొరేటర్ ఆర్ష కిరణ్మయి మల్లేశం,మెతుకు కాంతయ్యా,అనిల్, అటెపు వేణు,లింగమూర్తి,జంగపెల్లి మల్లయ్య,కాశెట్టి శ్రీనివాస్, దామోదర్, గుండటి శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## జాబ్ వేలకు... ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

**చిట్యాల, ఏప్రిల్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలో జాబ్ రిజిస్ట్రేషన్ లో పాల్గొన్న చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా చేపట్టిన జాబ్ మేల రిజిస్ట్రేషన్ లో గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. యువజన కాంగ్రెస్ నాయకులు అందుగుల రాజు , నవీన్ , రవితేజ , దయాకర్ , భవాని , శివమణి , జస్వంత్ తదితరులు పాల్గొన్నారు..



## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి







**హనుమకొండ, ఏప్రిల్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** సైనిక్ పాఠశాల తరహాలో పోలీసు పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రాజెక్ట్ లో భాగంగా మంచిరేవులలో తొలి స్కూల్ ప్రారంభించే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సహచర ఎమ్మెల్యేల తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి స్కూల్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ స్కూల్ లో అమరులైన పోలీస్ కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆ తర్వాత సర్వీస్ లో ఉన్న కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారుల కుటుంబాల పిల్లలకు 50 శాతం సీట్లను, స్థానికులకు 50 శాతం సీట్లు కేటాయించనున్నారు. ఓపెన్ కేటగిరి విధానంలో సీట్లు అందుబాటులో ఉంటాయని 1వ తరగతి నుంచి 5వ తరగతుల్లో అడ్మిషన్ కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపీఎస్) వెబ్సైట్ అప్లై చేసుకోవచ్చు అన్నారు. ప్రతి క్లాసులో 40 సీట్లు ఉంటాయన్నారు. 5 తరగతులు కలిపి మొత్తం 200 సీట్లు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. మన రక్షణ కోసం అనుక్షణం పహారా కాసే పోలీసు సోదరుల బిడ్డల సంక్షేమం కోసం ఒక మంచి ఆలోచనన తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, పోలీస్ అధికారులకు పోలీసు కుటుంబాల తరఫున వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంతి ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, పోలీస్ కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి







**ఖానాపూర్, ఏప్రిల్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం పాకాల ఆయకట్టు రైతులకి తీవ్రమైన నష్టం జరిగింది. గత 3 రోజులుగా 2 సార్లు కురిసిన వడగళ్ల వర్షం 200 కిలోమీటర్ల వేగంతో వచ్చిన గాలి బీభత్సం వల్ల పొట్టకి వచ్చి ఈనినటువంటి వరి పంట పూర్తిగా నష్టం జరిగింది. వేలాది ఎకరాల్లో నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ,వ్యవసాయ శాఖ వెంటనే దిగి వచ్చి పంటల పరిశీలన చేసి వెంటనే సర్వే నిర్వహించి నష్టపోయిన ప్రతి రైతు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన డిమాండ్ చేస్తుంది. క్షేత్ర స్థాయి పరిశీలనకు 3 రోజులు అయినప్పటికీ జిల్లా యంత్రాంగం స్థానిక శాసన సభ్యుడు కనీసం స్పందించక పోవడం దురదృష్టం రైతులకు పెట్టుబడి పూర్తి అయింది దిగుబడి చేతికి వచ్చే ఈ సమయంలో తీవ్రమైన నష్టం జరిగింది,తీర్చలేనిది నష్ట పరిహారం ఎంత ఇచ్చిన రైతుకి నష్టమే జరిగింది.రైతు భరోసా ఇవ్వకపోయినా పెట్టుబడి పెట్టీ పంటలు సాగు చేస్తే అకాల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. ఈ ప్రాంత బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు రైతు కుటుంబాలు పెద్ద ఎత్తున వివిధ దశలలో ఆందోళన చేస్తాం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తాం వ్యవసాయ శాఖ అధికారుల తీరు దున్నపోతు మీద నీళ్లు పడ్డట్టే ఉందివడగళ్ల వాన ప్రభావంతో గాలి బీభత్సం తో పంట నష్టం జరిగింది. పంట మొత్తం కూడ పాలు పోసుకునే దశలో వరిగింజ తెల్లబారి పోయిన కూడ దానికి కారణాలు కుంటి సాకులు చెప్పి తప్పించుకుని తిరుగుతున్నారు ఇది మంచిది కాదు ఈ ప్రాంతం లో రైతులు చైతన్యవంతులు గతంలో కూడా ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా నష్టం ఎవరికి జరిగితే వారికి సర్వే నిర్వహించి ఒక ఆందోళన లేకుండా చెక్కులను ఇంటికి పంపించిన చరిత్ర కేసీఆర్ ది ఇవాళ ఈ నష్టం జరిగి 3 రోజులు అవుతున్న కూడ ఒక్కడు కూడ స్పందించక పోవడం దుర్మార్గం ఆందోళనలు ప్రారంభం కాకముందే రైతులను ఆదుకోవాలి గ్రామాల వారీగా ముఖ్యంగా పంటల నమోదు జరిగింది కాబట్టి ప్రతీ రైతు వారీగా పరిశీలన చేసి జరిగిన నష్టాన్ని అంచనావేయాలని కోరుతున్నాను.మండల పార్టీ అధ్యక్షులు వెంకట నర్సయ్య మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణు కృష్ణ మాజీ వైస్ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ , ఎంపిటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట,ఏప్రిల్10(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలం శాయంపేట గ్రామానికి చెందిన పుల్యాల వినోద్ నానమ్మ పుల్యాల ఓదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబ సభ్యులను గురువారం రోజున పరామర్శించి మృతురాలు పుల్యాల ఓదెమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు మృతురాలి కుటుంబానికి తను అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో శాయంపేట తాజా మాజీ సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాసాడి కిషన్ రావు యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**పరకాల,ఏప్రిల్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు. గురువారం పరకాల మండలం పోచారం గ్రామంలో కోడెపాక సంపత్ రాణి గారిల లబ్ధిదారుని ఇంట్లో అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ....గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, తినేందుకు సన్నబియ్యం మార్కెట్లో కొనుక్కుని తిరేవార న్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారురాష్ట్రంలోని ప్రజలు సన్నబియ్యం తీసుకుని సంతోషంగా ఉన్నారని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భారాన్ని తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నా రు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా,పోషక ఆహారాన్ని సమృద్ధిగా అందుకునేలా పథకం రూపొందించబడిందన్నారు. సన్న బియ్యం పంపిణీ వ్యవస్థలో ఇలాంటి అక్రమలను సహించేది లేదన్నారు.

## ఎంపీ డా. కడియం కావ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్, నేతలు



**హనుమకొండ, ఏప్రిల్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య జన్మదినం పురస్కరించుకొని, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి, పసునూరి మనోహర్, షెడ్యూల్ కులాల హక్కుల జాతీయ, రాష్ట్ర నాయకులు ఎంపీ కావ్యకి పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పసనూరి మనోహర్ మాట్లాడుతూ.. కడియం కావ్య ఎంపీగా కలిసి సంవత్సర కాలంలోనే పార్లమెంట్లో తన గలాన్ని వినిపించి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రావలసిన ప్రాజెక్టులను తీసుకోవచ్చుటలో ముందంజలో ఉన్నారు. మామునూరు లో ఏర్పాటు, కాజీపేటలో వ్యాగన్ వర్క్ షాప్ తీసుకురావడానికి ఆమె చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఇంకా అనేక పరిశ్రమలను ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీసుకురావడంలో ఆమె తీసుకుంటున్న శ్రద్ధను హర్షించదగ్గ విషయమన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో .. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుర్రపు యాదగిరి తదితరులు కలిసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

**నర్సంపేట, ఏప్రిల్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** చెన్నారావుపేట మండల సిఐటియు కన్వీనర్ జన్ను రమేష్ అన్నారు చేన్నరావుపేట మండలం లో గ్రామపంచాయతి కార్మికులు బకాయి వేతనాలు చెల్లిచాలని స్థానిక ఎంపీడీవో కి గ్రామపంచాయతీ సిబ్బంది పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) చెన్నారావుపేట మండలం కన్వీనర్ జన్ను రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది యొక్క సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి, వేతనాలకు బడ్జెట్ కేటాయించాలి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి అన్నారు పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలి అన్నారు, జీవో నెంబర్ 51 ని సవరించాలి మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలి, పాత కేటగిరీలన్నిటిని కొనసాగించాలి, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలి, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలి, అన్నారు పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలి, అన్నారు పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి వేతనాలు పెంచాలి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలి, వేతనాలు చెల్లించాలి పంచాయతీల అవసరాల ప్రతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలి, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలి అన్నారు, అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి అని అన్నారు, మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు పదివేలు కాకుండా 20000 ఇవ్వాలి అని అన్నారు, పంచాయతీ సి సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి అని డిమాండ్ చేయడం జరిగింది. జిపి మండల అధ్యక్షుడు దూడయ్య ,రాజు, రాజేందర్ మల్లయ్య,వీరేశం, రమేష్ సురేష్ ,రాజు ,శ్రీను ,లింగయ్య వెంకటరెడ్డి పాల్గొన్నారు



# అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యం

**● కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





**హనుమకొండ, ఏప్రిల్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యమని దీనికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ల లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలానికి సంబందించిన 77మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 77లక్షల 08వేల 932రూపాయల విలువ గల చెక్కులను అలాగే 38మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 11లక్షల 99వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం రూ. 88లక్షల 07వేల 932రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంటవెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీతో పాటు అన్ని వర్గాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రూ. 6వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. రూ. 60వేల నుండి 4లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే ఈ పథకాన్ని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులలో గాని, అమలు చేసే సంక్షేమ పథకాలలో కానీ ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాని దీనికి అధికారులు సహకరించాలని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు నియోజకవర్గం లో అవినీతి కి తావులేదని స్పష్టం చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి, ఆర్డీవో వెంకన్న, ఇతర అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం కాలువ పై రోడ్డు గుంతలు పుడ్చేదేవర్

**- రైతులకు ఉపాధి హామీ కూలీలకు తప్పని తిప్పలు...**

ఖానాపూర్, ఏప్రిల్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):





ఖానాపూర్ మం డలం పాఖల సంగెం కాలువ రోడ్డు గుంతలు గుంతలు గా మారి.పంట పొలాల వైపు వెళ్లే రైతులు చాలా ఇంబ్బందులకు గురైతున్నారు. అలాగే ముఖ్యంగా లంబాడి బుర్ర దగ్గర రోడ్డు పై పెద్ద రంధ్రం పడి అటవైపు వెళ్లే రైతులు కానీ ఉపాధి హామీ పను లకు వెళ్లే కూలీలు వెళ్లాలంటే ఎప్పుడు అ గుంత ఉన్న కాలు వలో పడుతమో అని అంటున్నారు అటువైపుగా ఆటోస్ పనికి వచ్చే వాళ్ళని తీసుకువెళ్లే క్రమంలో చాలా ఇబ్బందులకు గురవు తున్నట్లు తెలిపారు.సంబందించిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోని ఈ రోడ్డు మార్గంలో ఉన్న రంధ్రాన్ని పూడ్చివేసి రోడ్డు మారమ్మత్తులు చేయాలని రైతులు ఉపాధి హామీ కూలీలు ఆటో డ్రైవర్లు కోరారు.

# ‘జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రకు అపూర్వ స్పందన

**● పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**









**శంకరపట్నం,ఏప్రిల్10(పీసీడబ్ల్యూ న్యూస్ ):** శంకరపట్నం మండలంలోని అంబాలపూర్, ఇప్పలపల్లి, కరీంపేట గ్రామాల్లో గురువారం నిర్వహించిన ‘జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రకు అపూర్వ స్పందన లభించింది. అంబాలపూర్ నుంచి కొనసాగిన ఈ పాదయాత్రలో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ జాతీయ నాయకులను బీజేపీ నాయకులు అవమానించడం వెనుక కుట్రలను పాదయాత్రల సందర్భంగా ప్రజల ముందు బహిర్గతం చేశామన్నారు. జాతిపిత గాంధీజీని, రాజ్యాంగ నిర్మాణత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడమే కాకుండా రాజ్యాంగాన్ని అగౌరవపర్చడం సహించరాని విషయమని ఆయన పేర్కొన్నారు. మహానాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చేందుకు ‘జై బాపు, జై భీమ్, జై సంవిధాన్’ పేరిట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాదయాత్రలు రాష్ట్ర మంతటా విజయవంతమయ్యాయని, పాదయాత్ర సందర్భంగా ప్రజలను చైతన్యవంతులను చేశామన్నారు.ఈ పాదయాత్రలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కె.పద్మ, అంబా లపూర్, చింతలపల్లి, కరీంపేట గ్రామాల పార్టీ అధ్యక్షులు ఏగుర్ల ఎల్లయ్య, బొల్లెడ్ల జగన్ రెడ్డి, ఎగ్గని రమేశ్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్ష సూచన ఉన్నప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించరా...?

**● బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్**



**కరీంనగర్ జిల్లా,ఏప్రిల్10(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో భారీ వర్షాలు ఉన్నాయని ఒకవైపు వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికీ కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం,కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న ధాన్యాన్ని తడవకుండా తాడిపత్రిలు సమకూర్చకపోవడంరైతాంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలిసి ఆయన కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు తక్షణం కొనుగోలు కేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని, హమాలీలు, గోనే సంచులు, సుతిలి మరియు రవాణా ఏర్పాటు చేసేలా అధికార యంత్రాంగాన్ని ఆదేశించాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం పంట కోతల సీజన్లో అకాల వర్షాలు కురుస్తూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం మొక్కజొన్నలు తడుస్తున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగానికి చీమకుట్టినట్టైనా లేదని ఏ రోజు కూడా ముందు జాగ్రత్తలు తీసుకున్న పాపాన పోలేదని అధికార పార్టీ మంత్రులు గానీ, శాసనసభ్యులుగాని జిల్లా అధికార యంత్రాంగం ను హెచ్చరించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిస్తే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణలో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించింది.. భవిష్యతంతా బిజెపిదే...

- **మొన్నటి ఎమ్మెల్సీ ఫలితాలే ఇందుకు నిదర్శనం.**
- **ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి.**
- **సీఎం రేవంత్ రెడ్డి బిజెపిని అడుగుపెట్టనీయమని పగటి కలలు కంటున్నాడు.**
- **బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**



**కరీంనగర్ రూరల్,ఏప్రిల్10(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో బిజెపి ఎక్కడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారని, బిజెపి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందని,నేడు కెసిఆర్ ధోరణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాట్లాడుతున్నారని, ఆయన కూడా బిజెపి సత్తా ఏంటో తెలిసి వచ్చేలా చేస్తామని, మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి ఏంటో చూపెట్టామని, భవిష్యత్తు అంతా బిజెపి దే నని , తెలంగాణలో తిరుగులేని శక్తిగా బిజెపి అవతరించిందని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జామనపల్లి గ్రామంలోని గందె రామారావు కళ్యాణ మండపంలో క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా బిజెపిని నిలువరించాలని, అడ్డుకోవాలని చూసినా అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని తెలిపారు. బిజెపిని అడుగుపెట్టనీయమని రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగటి కలలు కంటుందన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా బిజెపికి ప్రపంచంలోనే రికార్డు ఉందన్నారు. ప్రజలకు బిజెపి పట్ల ఉన్న విశ్వాసంతోనే దేశంలోని 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఇంకో 6 భాగస్వామ్య ప్రభుత్వాలు(ఎన్డీఏ) కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, అందుకే స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుందన్నారు. బిజెపి నాయకులు గాండ్ల గోపాల్ గూడెం శ్రీనివాస్ గుర్రం కమలాకర్ రెడ్డి మాదాసు శివరామకృష్ణ శ్రీనివాస్ సునీల్ శేఖర్ యుధిష్టర్ శ్రీనివాస్ శంకరయ్య అమరేందర్ రమేష్ సాయి శ్రీకాంత్ సంజీవ్ శ్రీనివాస్ రాజు హరీష్ వినయ్ రవి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# రేణికుంట వాసి సంపత్‌కు మూడు చక్రాల బ్యాటరీ బైక్ అందజేత

**తిమ్మాపూర్,ఏప్రిల్10(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన బోయిని సంపత్ అనే వికలాంగునికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బ్యాటరీతో నడిచే మూడు చక్రాల బైక్ ను అందజేశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఈ బైక్ ను అప్పగించారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇటీవల రేణికుంట గ్రామానికి వెళ్లినప్పుడు బోయిని సంపత్ తన గోడు వెళ్లబోసుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన సంపత్ కాళు చితికిలబడంతో నడవలేని పరిస్థితుల్లో మంచానికే పరిమితమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సానుకూలంగా స్పందిస్తూ బ్యాటరీ బైక్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా మహిళా సంక్షేమ శాఖ నుంచి 40 వేల రూపాయల విలువ చేసే మూడు చక్రాల బ్యాటరీ బైక్ ను సమకూర్చి సంపత్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, రేణికుంట గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుక రాజు,పార్టీ నాయకులు తమ్మనవేణి రాములు యాదవ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, కొండల్ రావు,కరుణాకర్, ఎలుక శ్రీధర్,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని లింగయ్య, బోయిని దివాకర్, గోనెల మొండయ్య, బుర్ర అశోక్, బోయిని నారయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్టు బేతమల్ల సహదేవ్ జన్మదిన వేడుకలు...





**కురవి, ఏప్రిల్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సీనియర్ జర్నలిస్టు బేతమల్ల సహదేవ్ జన్మదిన వేడుకలను జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా కురవి జర్నలిస్టు మండల ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి యు డబ్ల్యూ జె (ఐజేయు ) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు అజ్మీర కోటేష్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కురవి మండల జర్నలిస్టు ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సీనియర్ జర్నలిస్టు జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్ అన్నగారికి మండల జర్నలిస్టుల తరఫునుండి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు అయినటువంటి సహదేవ్ ఎంతోమందికి ఆదర్శంగా తన కళాని పదును పెడుతూ ఎన్నో సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై కృషి చేస్తూ ప్రజల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లే దశలో తీసుకువెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించే వ్యక్తి సహదేవ్. అంతేకాకుండా ఎంతోమంది జర్నలిస్టులకు ఆదర్శంగా తను నేర్చుకున్న ఓనమాలని శిష్యులకు నేర్పే గురువుగా మారారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు గుర్తించి మండలంలో సీనియర్ జర్నలిస్టు అయినటువంటి బేతమల సహదేవ అన్న కి ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందజేయాలని కురవి మండల ఐజేయు జర్నలిస్టుల తరపు నుండి అందించాలని ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య కోరారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సీనియర్ జర్నలిస్టు అయినటువంటి బేతమల సహదేవ్ ను గుర్తించి ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందజేయాలని వారు ఐజేయు జర్నలిస్టుల సంఘం నుండి ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కురవి సీనియర్ జర్నలిస్ట్ బాలు నాయక్,మండల కోశాధికారి ఆమేడ నాగరాజు,ఉపాధ్యక్షులు ఎస్.కె కాజా, పొన్నెబోయిన వెంకన్న, సంఘ సభ్యులు, కొప్పుల శ్రీనివాస్, ఉపేందర్, కొల్లూరి గణేష్, నాగేశ్వరరావు, పేరాల ఉపేందర్, పేరం వీరస్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కిన్నెర మల్లయ్య, అంబేద్కర్ గ్రామపాటి అధ్యక్షులు కలగూర నాగరాజు,జనసేన మండల అధ్యక్షుడు బూర్గుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసోవాలి...

● మున్సిపల్ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్...

**కరీంనగర్,ఏప్రిల్10(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా గురువారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఎన్టీఆర్ చౌరస్తాలో గల మహాలక్ష్మి కాలనీ వద్ద గల ప్రధాన డ్రైనేజీ అభివృద్ధి పనులను తనిఖీ చేసి పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణం పనులను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం 44 వ డివిజన్ లో పర్యటించి మాజీ కార్పోరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ తో కలిసి స్థానికంగా ఉన్న ప్రధాన స్టాం వాటర్ డ్రైనేజీ కల్వర్టు సమస్యతో పాటు కాలనీలో పలు సమస్యలను పరిశీలించారు. ప్రధాన స్టాం వాటర్ డ్రైనేజీ శిథిలావస్తకు చేరి వరద నీరు రోడ్లు,నివాస ప్రాంతాల్లోకి వరద నీరు రావడంతో సమస్యను మాజీ కార్పోరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ కమీషనర్ దృష్టికి తెచ్చారు. అనంతరం స్టాం వాటర్ డ్రైనేజీ సమస్యతో పాటు, ఇతర మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీస్కోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా



వద్ద గత కొద్ది రోజులుగా పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. సమస్య దృష్టికి వచ్చిన వెంటనే డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీస్కోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పెద్ద డ్రైనేజీ నిర్మాణం కు ప్రణాళికలు సిద్దం చేసి ప్రస్తుతం పనులు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసి స్థానిక ప్రజల సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. త్వరలోనే డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అంతే కాకుండా 44 వ డివిజన్ లో ప్రధాన స్టాం వాటర్ డ్రైనేజీ తో పాటు దృష్టికి తెచ్చిన వివిధ సమస్యలను కూడ వెంటనే పరిష్కరించేలా అధికారులను



ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, డీఈ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డా. కడియం కావ్యక్క జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కడియం అభిమానులు

● వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు





**హనుమకొండ, ఏప్రిల్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యక్క పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని, గురువారం వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ పార్టీ నాయకులతో కలిసి ఎంపీ డాక్టర్ కావ్య ను కలిసి కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవా చేయాలనే సంకల్పం తో కడియం ఫౌండేషన్ ను స్థాపించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో వారు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందుతున్న కావ్యక్క ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని మనసారా ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో “వేలేరు మండల యూత్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, వల్లెపు రెడ్డి రమణ రెడ్డి,తోట నాగరాజు, పెసరు రమేష్,చాడ నర్సింహా రెడ్డి, సద్దాం హుస్సేన్, మండల NSUI అధ్యక్షులు జెట్టి అరవింద్, మైనార్టీ నాయకులు ఆరిఫ్, సోషల్ మీడియా ఇంచార్జ్ సలీం మాలిక్, అమర్సింగ్, పెద్ది శ్రీనివాస్, కరుణాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకానికి పెరుగుతున్న ఆదరణ

● పేదింట్లో భోజనం చేసిన కలెక్టర్,ఎమ్మెల్యే...

● మమత-గణేష్ దంపతులు...



**శంకరపట్నం,ఏప్రిల్10(పీసీడబ్ల్యూ న్యూస్):** సన్న బియ్యం పథకానికి పేదల నుంచి ఆదరణ పెరుగుతోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో చలిగంటి మమత-గణేష్ దంపతుల ఇంట్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణలతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం పథకంపై ఆ దంపతుల అభియాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు చౌకధరల దుకాణాల్లో దొడ్డు బియ్యం పొందిన రేషన్ దారులు ఇప్పుడు సన్న బియ్యంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పథకంపై ఆదరణ లభిస్తోందన్నారు. ప్రతి నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని చేపట్టిందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే సదరు లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.ఇదిలా ఉండగా, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఇద్దరు అదనపు కలెక్టర్లు తమ ఇంట్లో భోజనం చేయడంపై మమత-గణేశ్ దంపతులు సంతోషం పట్టలేక తబ్బిబ్బయ్యారు.

# ప్రజలకు కావాల్సింది ప్రయాణయి ఆర్టీసీకి కావలసింది ఆదాయం

● నేటి డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ఆదాయం వచ్చే రూట్లలో బస్సులను నడపమని కోరుతున్న ప్రజలు ● ఆర్ఎంగా మీరు డిఎంకు అనుమతులు ఇవ్వండి






**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 10(పీసిడబ్ల్యూ న్యూస్):** ఆదాయం కోసం ప్రతి ఒక్కరిని సలహాలు సూచనలు ఇవ్వాలని పలుమార్లు తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నో మార్లు డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణికులకు కావలసిన ఆర్టీసీకి ఆదాయం వస్తున్న రూట్లో బస్సులో నడపండి అని కోరినప్పటికీ కూడా చూద్దాం -వేద్దాం అనే మాట తప్ప ఆదాయం వచ్చే రోడ్లలో బస్సులు నడపడం లేదని కొన్ని ప్రాంతాల ప్రజలు వారి బాధలను పిసిడబ్ల్యూ న్యూస్ ద్వారా తెలియపరుస్తున్నారు. ఆదాయం వచ్చే మొదటి స్థానం తొర్రూరు,మోత్కూరు,వలిగొండ, చౌటుప్పల్, దిలీషుక్ నగర్ తొర్రూరు నుండి ఉదయం 6 లేదా 7 ప్రాంతంలో బస్సులు నడిపించాలని పదే పదే అనేక మార్లు కోరినప్పటికీ కూడా బస్సులు నడుపలేకపోతున్నారు. డిపోకు ఆదాయాన్ని తెచ్చే బస్సు రూటు అదే అంటున్నారు పలు గ్రామాల ప్రజలు. తొర్రూరు డిపో పరిధిలోని మరో ఆదాయాన్ని తెచ్చే బస్సు రూటు అన్నారం షరీఫ్, హైదరాబాద్, వీరే కాకుండా లేబర్తి ప్రజలు కూడా వారికి ఎలాంటి బస్సు సౌకర్యం లేక హైదరాబాద్ వెళ్లాలంటే అనేక అవస్థలు ఎదుర్కొంటున్నామని ఆ ప్రాంత ప్రయాణికులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నారం షరీఫ్, లాబర్తి ప్రజలు వరంగల్ రీజినల్ మేనేజర్ ను వేడుకుంటున్నారు తొర్రూరు డిపో మేనేజర్ కు అనుమతి ఇచ్చి బస్సు నడిచే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తొర్రూరు నుండి అన్నారం షరీఫ్, లాబర్తి మార్గం ద్వారా వరదన్నపేట, ఉప్పల్ ఎక్స్ రోడ్ వరకు బస్సు నడిపే విధంగా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఘనంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య జన్మదిన వేడుకలు

● శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు

● క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, మహిళలు











**హనుమకొండ, ఏప్రిల్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ, కనకదుర్గ కాలనీలోని వరంగల్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పుట్టినరోజు సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యాంపు కార్యాలయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ని పుష్పగుచ్చాలు, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముంబైలో సర్వజాతి ధర్మ సమ్మేళనంలో ఐక్యత రాగం




**ముంబై, ఏప్రిల్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పీపుల్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఇద్ మిలన్ పురస్కరించుకొని బుధవారం ముంబైలోని ఖిలాఫత్ హౌస్ లో సర్వజాతి ధర్మ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ముస్లిం, క్రిస్టియన్, జైన్, పార్సీ, మరాఠా, కోలి (బెస్త), బంజారా, బండారి (గౌడ), మాల జాతికి చెందిన ప్రతినిధులు హాజరైనారు. ఈ శుభ సందర్భంగా “కమిటీ” వారు ప్రతి కుల నాయకులకు పుష్పం ఇచ్చి శాల్వకప్పి సన్మానించారు. ఇందులో సిక్కుధర్మ గురువు సర్దార్ హర్విందర్సింగ్ ఖల్సా, పార్సీ ధర్మగురు, వరల్డ్ మెమన్ ఫెడరేషన్ నాయకులు ఇక్బాల్ మెమన్, ఖురేష్ సంఘం నేత షానవాజ్ థానవాలా, ఖురేష్ కమ్యూనిటీ నేత అయ్యూబ్ ఖురేషి, భత్కల్ సమాజ్ ముంబై నేత ఆదిల్ నగర్మఠ్, సమానీ జమాత్ ముంబై నేత రియాజ్ సమాని, ముస్లిం సంభాజి బ్రిగేడ్ నేత ఆకిఫ్ దఫేదార్, కాంగ్రెస్ నేత నజుద్దీన్ రయీన్, శివసేన యు.టి.బి కార్యదర్శి డా.సంజయ్ పాటిల్ లు ఉపన్యసించారు. ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ మనువడు తుషార్ గాంధీ మాట్లాడుతూ 1992లో అద్వానీ తన రథయాత్రను బుల్డోజర్ గా ఉపయోగించి బాబ్రీ మసీదును అమరత్వం చేసిన నాటి నుంచి మనం సరైన పద్ధతిలో వారిని ఎదుర్కొనలేక పోయామని ఆవేదన చెందారు. వారిని అంచనా వేయడంలో మన ద్వారా కూడా పొరపాట్లు జరిగాయని ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరముందన్నారు. బాపూజీ కాలంలో అనేక పద్ధతుల్లో స్వతంత్ర పోరాటం చేసినట్లు నేడు మనువాద ఫాసిజంపై ఉద్యమించాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. విజయం నిజమైన హిందువుల ఐక్యత తోపాటు సర్వ ధర్మీయులదే అంటూ ఆశాభావం వ్యక్తపర్చారు. కార్యక్రమానికి ఉర్దూ హిందుస్థాన్ టైమ్స్ ఎడిటర్ సర్ఫరాజ్ అర్జు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తెలుగు ప్రతినిధిగా మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.




# అనుమానమే హత్యకు కారణం

- నిందితులను రిమాండ్‌కు తరలింపు

**మేడ్చల్ ఏప్రిల్ 10(పీసిడబ్ల్యూ న్యూస్):** బోడుప్పల్ ఇంద్రా నగర్ కాలనీలో జస్ట్ ఫిట్ జిమ్ లో ట్రైనర్ ఎర్పుల సాయి కిషోర్ (34) ని అతని స్నేహితుడు మల్లెల చంటి (34) మరో ముగ్గురు స్నేహితులు కలిసి జిమ్ లో డంబెల్ తో కొట్టారు. చికిత్స పొందుతూ సాయి మంగళవారం మృతి చెందాడు. ఈ హత్యకు గల కారణం భార్య, స్నేహితుడు సాయి కిషోర్ పై అనుమానం మే కారణమని తెలిపారు. మిత్రుడు సాయి కిషోర్ కి చంటి ఎన్నిసార్లు చెప్పినా పద్ధతి మార్చుకోలేదని అతనిని ఎలాగైనా హత్య చేయాలనే చెంగిచర్ల మేకల మండి వద్ద కత్తి కొనుక్కొని మిత్రులతో కలిసి జిమ్ కి వెళ్లి డంబెల్ తో సాయి ని కొట్టి చంపడాని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా చంటి అతనికి సహకరించిన బోడుప్పల్ కి చెందిన ముగ్గురు మిత్రులు ధ్రువ కుమార్ సింగ్, శ్రీకాంత్ మరియు మల్కాజిరి కి చెందిన సాయి కిరణ్ అనే నలుగురు నీ గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని సీఐ గోవింద రెడ్డి తెలిపారు.



# చేపల పేరుతో చెరువులో నీరులూటి?

- భూగర్భ జలాల నీరు లేకుండా ఎడారి లాగా మారనున్న చెరువులు.
- మూగ జీవులకు నీటి కరవే ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానికులు?.
- అధికారుల రాకతో పరారైన మత్స్యకారులు?.





**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 10(పీసిడబ్ల్యూ న్యూస్):** అసలే వేసవికాలం, అందులో వర్షాలు లేక అల్లాడుతున్న జనం. భూగర్భ జలాల్లో నీరు లేక పంటలకు నీరు అందక ఆవేదనకు గురవుతున్న రైతన్నలు. ఇదే అదునుగా భావించిన గ్రామ మత్స్యకారులు వారి స్వార్థ ప్రయోజనాల కొరకు ఎవరికీ తెలియకుండా డీజిల్ ఇంజన్లతో నీటిని తోడేస్తున్నారు?. గత రెండు రోజులుగా ఈ తతంగం కొనసాగుతున్న అటువైపుగా ఎవరూ పోకపోవటంతో వారి ఇష్ట రాజ్యంగా చెరువులోని నీటిని తోడిస్తూ బయటికి వదిలేస్తున్నారు. చేపల పేరుతో నీటిని తోడేస్తున్న విషయాన్ని కొందరు రెవెన్యూ అధికారులకు సమాచారాన్ని చేరవేగా అధికారులు వస్తున్నారనే విషయాన్ని తెలుసుకొని మత్స్యకారులు వారి పూర్తి సామాన్లు అక్కడే వదిలేసి పారిపోయారు?. పైన ఎండ వేడి,గుంతలో నీరు లేక చనిపోయిన చేపలు ఎన్నో?. అక్కడికి వచ్చిన స్థానికులు కొందరు ఇలా చెరువులో నీరు తోడేయటం సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా మత్స్యకారులతో సమావేశం ఏర్పాటు చేసి చేపలను వలలో ద్వారా పట్టుకునేందుకు అవగాహన కల్పించాలని కొందరు కోరుతున్నారు. ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతం కూడా కాదు, మహబూబాబాద్ జిల్లా తొర్రూరులోని ఫతేపూర్ గ్రామ శివారులో గల చెరువులో గురువారం చోటు చేసుకున్న సంఘటన. ఇప్పటికైనా అధికారులు భూగర్భ జలాలు అంతరించిపోకుండా చూసే బాధ్యత వారిపైనే ఉందని స్థానికులు కొందరు పేర్కొంటున్నారు.



# ప్రభుత్వ పథకాలలో అర్హులు అందరికీ సమ న్యాయం చేస్తాం

- స్వార్థం కోసం చెప్పే మాటలు నమ్మకండి: ఎమ్మెల్యే కోరం కనకయ్య





**బయ్యారం, ఏప్రిల్10(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో అర్హులందరికీ ప్రజాపాలనలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర సంక్షేమ పథకాలను షశ, బిశలు లేకుండా అందిస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం అన్నారు. మండలంలో రామచంద్రపురం పంచాయతీ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి, ప్రజాపాలనలో ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసి ఆ సన్న బియ్యం తో వండిన భోజనాన్ని ప్రజలతో కలిసి తింటూ ప్రజా సమస్యలపై ముచ్చటించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం లో ఎమ్మార్వో విజయ ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు కావలసిన మౌలిక వసతులు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు.తమ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట నామాలపాడు గ్రామాన్ని ఎంపిక చేసి గృహ నిర్మాణాలు చేపట్టి నేటి వరకు అర్హులైన వారికి ఇళ్లను లబ్ధిదారులకు అందించలేదని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తన ఉనికి కోసం సంవత్సరం కాలంగా నియోజకవర్గ ప్రజల పరిస్థితిని పట్టించుకోకుండా అధికారం ఉంటేనే ప్రజలు... లేకుంటే లేదు. అన్న చందాగా వ్యవహరించిన శైలి సరైనది కాదని దీని గమనించి గత ఎన్నికలలో బుద్ధి చెప్పారని, అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హడావిడి కార్యక్రమాలు చేపట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళిక రూపొందిస్తుందని, దీర్ఘకాలిక ప్రాజెక్టు కు సమయం పడుతుందని, స్వల్ప కాలంలో తక్కువ డబ్బుతో, నీటిలభ్యత కోసం దేవాదుల నుండి బయ్యారం చెరువుకు నీటి లభ్యతపై పర్యటించి, పరిశీలించామని, దానిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సాధ్య, సాధ్యల పరిశీలనకు ప్రభుత్వ యంత్రాంగానికి అప్పగించినట్లు తెలిపారు. నీటి వనరుల లభ్యతపై అందుబాటులో ఉన్న అన్ని వనరులను పరిశీలన చేసే క్రమంలో ఏదో జరుగుతుంది, ఏమో అవుతుంది అనే భావాన్ని బయ్యారం మండల ప్రజలపై రుద్ది బయ్యారం మండల ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీసే ప్రయత్నం జరుగుతుందని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు అంటూ మండల ప్రజలకు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బయ్యారం నామాలపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇందిరమ్మ ఇళ్లకు 110 మంది లబ్ధిదారున్ని ఎంపిక చేయగా వారిలో కొంతమంది అనర్హుల్గా తేలాయని అన్నారు. అనంతరం సోసైటి కార్యాలయంలో చైర్మన్ మూల మధూకర్ రెడ్డి ఆధ్వర్యంలో బాదితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# మరిపెడ బాలికల మినీ గురుకులంలో విద్యార్థుల ఆరోగ్యం గాలికి వదిలేసిన ఏఎన్ఎం ...!

- విద్యార్థుల తల్లిదండ్రులపై ఏఎన్ఎం ఆక్రోషం
- అంతా నా ఇష్టం ..!
- మీరెవరు నాకు చెప్పడానికి... !








**మహబూబాబాద్/మరిపెడ, ఏప్రిల్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ మినీ గురుకులంలో విద్యార్థులు చేరాలంటే ఓ పక్క భయ భయంతో విద్యార్థుల తల్లిదండ్రులు చదువు నేర్చుకునేందుకు తీసుకు వస్తున్నా..అక్కడ చదువు పక్కకు పెడితే వారి ఆనారోగ్యంతో బాధపడుతూ కాలం వెళ్ళ దీస్తున్నారు. గురుకులంలో ఏఎన్ఎం విధులు సక్రమంగా నిర్వహించక పోవడంతో విద్యార్థుల ఆరోగ్యం గాలికి వదిలేసి ఇదేమిటనే ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులపైనే ఆమే చిందులు వేయడం పై నిత్యం కృత్యంగా మారటంతో పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అన్ని వసతులు ఉన్నాయి. విద్యార్థులకు చక్కని చదువు నేర్పుతామని చిలక పలుకులు పలుకుతున్న అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించడం చర్చనీయాశంగా మారింది . వివరాల్లోనికి వెళితే మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో బాలికల ప్రభుత్వ మినీ గురుకులం 1నుండి 5వ,తరగతి వరకు ఉన్న పాఠశాలలో విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించవలసిన ఏఎన్ఎం మాత్రం తమ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థులకు ఎలర్జీ జ్వరము తదితర అనారోగ్య సమస్యలతో ఉండటంతో ఏఎన్ఎం తల్లిదండ్రులు లెక్క ఆరోగ్య విషయాలపై వ్యవహరించవలసి ఉన్న ఆమె ఆ విధంగా వివరించకపోవడంతో, విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి సమస్య ఏదైనా చెబుదామంటే భయం గుప్పిట్లో మగ్గుతున్నారు .ఏఎన్ఎమ్ ను వార్డెన్, ప్రిన్సిపాల్,ఉద్యోగ సిబ్బంది ఎవరైనా ప్రశ్నిస్తే.. మీరెవరు నన్ను ప్రశ్నించేది అంటూ చిందులు వేయడం ఆమె పరిపాటిగా మారినట్లుగా తెలుస్తుంది. విద్యార్థుల పెట్టెల లోని సామాన్లు పరిశీలన చేస్తూ వారి వద్ద ఉన్న ప్యాకెట్ మనీని కూడా కాజేస్తుందనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయం ఎవరికీ చెప్పుకోవాలో విద్యార్థులు సతమతమవుతూ తమ చదువును కొనసాగిస్తున్నారు. పాతుకపోయినా కాంట్రాక్టు ఏఎన్ఎం ఒకే చోట ఎనిమిది పది సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తూ తమకు ఎదురు లేదంటూ తాము చెప్పిందే వేదం, తమ చేసిందే పని అంటూ ,తమ విధులను నిర్వహిస్తూ పలువురిని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు ఇదేమిటని గురుకుల ఆశ్రమ పాఠశాలలో సిబ్బంది ప్రశ్నించిన నేను ఎస్టీ నన్ను ప్రశ్నిస్తే ఎస్టీ కేసులు పెడతానని భయభ్రాంతులకు గురి చేయడంతో ఆమె విధుల్లో ఎవరు జోక్యం చేయకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఒకే చోట ఇన్ని సంవత్సరాలు పనిచేస్తూ విద్యార్థులకు ఆరోగ్యాలను గాలికి వదిలేస్తూ, వారి విధులను సక్రమంగా నిర్వహించకపోవడం పై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని,విద్యార్థులు,వారితల్లి దండ్రులు ,పలువురు కోరుతున్నారు

# "సీతారామా ప్రాజెక్టు రీడిజైన్ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలి"


- " ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు సీతారామా లిఫ్ట్ ఇరిగషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగు, సాగు నీళ్ళు ఇవ్వాలి "
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు తెలంగాణ విద్యావంతుల వేదిక ఆద్వర్యంలో అఖిల పక్ష నేతల వినతి




**గార్ల, ఏప్రిల్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రీడిజైన్‌లో జరిగిన అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలని, ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు సీతారామా లిఫ్ట్ ఇరిగషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగు, సాగు నీళ్ళు ఇవ్వాలని గార్ల మండల అఖిల పక్ష నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గార్ల మండల కో అపరేటివ్ సొసైటీ కార్యాలయంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆద్వర్యంలో అఖిల పక్ష నేతలు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా అఖిల పక్ష నేతలు మాట్లాడుతూ పిబ్రవరి 16, 2016న. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు టేకులపల్లి మండలం రోళ్ళపాడు వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ. 7,926.147 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపన చేశారన్నారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజక వర్గాల లోని 24 మండలాల ప్రజలకు త్రాగు, సాగు నీళ్ళు అందించడమేనని వారన్నారు. 2018 లో ఈ ప్రాజెక్ట్ ను రీడిజైన్ చేస్తూ ప్రాజెక్ట్ వ్యయం 13,243.50 కోట్ల రూపాయలకు పెంచుతూ నాగార్జున సాగర్ ఆయకట్టుగా వున్న పాలేరు, ఖమ్మం, వైరా, వేంసూరు, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు ఈ ప్రాజెక్ట్ నీళ్ళను మళ్లిస్తూ, రోళ్ళపాడును రద్దు చేసి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు నీళ్ళు రాకుండా కుట్రలు చేశారన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఈ తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడం సరైంది కాదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నీళ్లలో ఇల్లందు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గాల వాటా ఎంతో తేల్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజకవర్గాల త్రాగు, సాగునీరు కోసం ప్రారంభించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ మార్చి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు చుక్క నీరు ఇవ్వకుండా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సీతారామ ప్రాజెక్ట్ 2016 ప్రతిపాదిత నమూనా (డి.పి.ఆర్)ను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సాగు త్రాగునీరు లేక ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజలు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని, ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ఇక్కడ కాదని నాగార్జునసాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరు, ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు నీళ్లను తరలించడం, స్తిరికరించడం లేదా రెండో పంటకు నీళ్లను తరలించుకపోవడం కుట్రపూరిత చర్య అభివర్ణించారు. 2016లో కేసీఆర్ శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టుకు ఆ తర్వాత నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు ఏ మాత్రం పొంతన లేదని తెలిపారు. కెసిఆర్ శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు/సీతారామ ప్రాజెక్టును రద్దుచేసి ఇల్లందు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేశారని వారన్నారు. సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ లో భారీ అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, మొదట ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాకు పూర్తి విరుద్ధంగా రీడిజైన్ చేసి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ లో జరిగిన అవినీతి అక్రమాలకు సంబంధించి పూర్తి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిజానిజాలు నెగ్గు తేల్చి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం సాగు, తాగునీరు అందించాలని అఖిల పక్ష నేతలు తమ వినతి పత్రంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాలన్నింటిపై తగు న్యాయ విచారణ చేపట్టేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని ఇల్లందు నియోజక వర్గ శాసన సభ్యులు కోరం కనకయ్యను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, సిపిఐ రాష్ట సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ రావు, బి ఆర్ ఎస్ గార్ల మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి గూగులోత్ సక్రు, సిపిఎం నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, నాగేంద్ర పవన్ కుమార్, టీజేఎస్ రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, పి. బిక్షపతి, టిడిపి నాయకులు రంగరాజు శివాజీ, మాళోత్ మాన్యా నాయక్, ఎం ఆర్ పి ఎస్ గార్ల మండల అధ్యక్షులు దూడపంగు శ్రీనివాస రావు,డి కిషన్,శాంతి కుమార్, మాగం లోకేష్, నాయకులు బొడ్డు నరసింహా రావు దేశపాక మురళీ,సక్రు , సారయ్య పాల్గొన్నారు.

# వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్

**● యాడ్స్ కోసం పనిచేయలేనంటూ..తిరస్కరణ**




రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ.25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.

# అల్లు అర్జున్ -అట్లీ కాంబినేషన్

**హీరోయిన్‌గా సమంత అంటూ వార్తలు**

కోలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, అల్లు అర్జున్ తన కొత్త సినిమాను చేయనున్నాడనే వార్త ముందు నుంచి వినిపిస్తుననప్పటి.. ఈ విషయాన్ని బన్నీ బర్త్ డే సందర్భంగా అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఓ కాన్సెప్ట్ వీడియోని కూడా వదిలారు. కాగా ఈ ప్రాజెక్టు ఇంటర్నేషనల్ రేంజ్ లో తెరకెక్కబోతున్నట్లుగా చూపించారు. అయితే అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాని నిజానికి త్రివిక్రమ్‌తో వస్తుంది అనుకున్నారు. కానీ 'పుష్ప 2' లాంటి సూపర్ సక్సెస్ వచ్చిన తర్వాత, త్రివిక్రమ్ లాంటి తెలుగు కే పరిమితమైన దర్శకుడితో చేస్తే ఆయన మార్కెట్ పడిపోతుందనే ఉద్దేశ్యంతో అల్లు అర్జున్ అట్లి తో సినిమా చేయడానికి కమిట్ అయ్యినట్లు– టాలీవుడ్ టాక్. ఇక.. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కి జోడీగా ఏ హీరోయిన్ నటిస్తుందా అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ భారీ బడ్జెట్ సినిమాలో బన్నీకి జోడీగా సమంతని తీసుకోబోతున్నారట. అవును.. సమంత



ఇప్పుడు గ్లోబల్ బ్యూటీ కాబట్టి ఈ పాన్ ఇండియా సినిమాలకి పర్ఫెక్ట్ ఛాయిస్ అని సామ్‌ని సెలక్ట్ చేసినట్లు–గా వార్తలు వినపడుతున్నాయి. ప్రజంట్ 'పుష్ప' తో అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. ఇక అట్లీ– ఎలాగూ 'జవాన్' తో బాలీవుడ్ లో రూ.1000 కోట్ల క్లబ్లో చేరాడు. కాబట్టి ఈ ముగురి కాంబినేషన్ అంటే బిజి నెస్‌కి బాగా హెల్ప్



అవుతుందని సమంతని సెలక్ట్ చే శారట. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# మరో దయ్యం కథతో... వస్తోన్న రామ్‌గోపాల్ వర్మ



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సక్సెస్ అందుకుని చాలా కాలమైంది. ప్రయత్నాలైతే చేస్తున్నాడు గానీ ఫలితం మాత్రం దక్కడంలేదు. ఆ సినిమా తీస్తాను? ఈ సినిమా తీస్తానని ప్రకటనలు చేస్తున్నాప్పటికి. అవి అక్కడికే పరిమితం అవుతున్నాయి తప్ప ప్రకటించిన ఏ ప్రాజెక్ట్ కూడా కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే మళ్లీ పాత వర్మని చూపిస్తానని ప్రామిస్ చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ మరో కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. అది కూడా దెయ్యం మీద. కెరీర్ ఆరంభంలో వర్మ 'భూత్' '12 వ అంతస్థు', 'రాత్రి', 'కౌన్', 'దెయ్యం', 'మర్రి చెట్టు–' లాంటి చాలా సినిమాలతో ప్రేక్షకుల్ని భయపెట్టి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. హర్రర్ మూవీస్ బాగా తీసేవాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే కొత్త హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ట్యాగ్‌లైన్. ఇందులో మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. స్టోరీకి సంబంధించి ఇంకా లోతును వర్మ పంచుకున్నారు.. 'మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెలతాము. కానీ పోలీసులు భయపడినప్పుడు ఎక్కడికి పరిగెత్తుతారు? అన్న పాయింట్ మీదనే కథాంశం తిరుగుతుంది. ఒక ఘోరమైన ఎన్‌కౌంటర్ తర్వాత ఓ పోలీస్ స్టేషన్ దెయ్యాల స్టేషన్‌గా మారుతుంది. గ్యాంగ్‌స్టర్ల దయ్యాల నుండి తప్పించుకోవడానికి పోలీసులందరూ భయంతో పరిగెత్తుంటారు' అని తెలిపాడు. కాగ తన మాటలో ఈ సినిమాపై వర్మ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు– కనిపిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# రెడీ అవుతోన్న రానానాయుడు వెబ్ సిరీస్2




వెంకటేష్, రానా కాంబోలో తెరకెక్కిన 'రానానాయుడు' వెబ్ సిరీస్ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. 2023 మార్చిలో రిలీజ్ కాగా బోల్డ్ అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఫ్యామిలీ హీరోగా వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్‌ను ఈ సిరీస్ కొంత డ్యామేజ్ చేసింది. దాంతో సెకండ్ సీజన్‌లో బోల్డ్‌నెస్ బాగా తగ్గించినట్లు– సమాచారం. ఇక 'రానా నాయుడు' సీజన్ 2కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చాలా రోజుల క్రితమే పూర్తయినట్లు వార్తలు వినిపంచగా.. తాజాగా ఈ మూవీపై ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. డీజే టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'జాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకకు రానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. కానీ వేడుకలో రానా దగ్గుబాటి కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి రాకపోవడం పై ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ క్లారిటీ ఇచ్చాడు. రానా ముంబాయిలో 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌కు డబ్బింగ్ పనిలో ఉన్నాడు అని తెలిపాడు. ఇక ప్రస్తుతం వెంకటేష్‌తో పాటు– రానా తమ పాత్రలకు డబ్బింగ్ చెబుతోన్నట్లు తెలిసింది. అంతే కాదు మే నెలలోగా ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం కంప్లీట్ చేసి, జూన్‌లో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. కాగా నెట్‌ప్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న ఈ సీజన్ 2లో వెంకటేష్, రానాతో పాటు– అర్జున్ రాంపాల్, కృతి కర్బందా, సుర్వీన్ చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. యాక్షన్ -క్రైమ్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ వెబ్‌సిరీస్‌కు కరణ్ అన్షుమాన్, సూపర్న్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.

# విశ్వంభర నుంచి 12న రామరామ లిరికల్ సాంగ్



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ– త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర నుండి ఈ మధ్య రిలీజ్ అవుతున్న పోస్టర్స్ లో చిరు లుక్ మెగా ఫ్యాన్స్ ను ఫుల్ ఖుషి చేసింది. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేది కామెంట్స్ వినిపించాయి. ?ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసేందుకు యూనిట్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. విశ్వంభర ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ నెల 12 న హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికారక పోస్టర్ రిలీజ్ చేసారు మేకర్స్. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. చిరు నుండి లాంగ్ గ్యాప్ తర్వాతవస్తున్న సినిమా కావడంతో మెగా స్టార్ ఫ్యాన్స్ విశ్వంభరపై భారీ అంచనాలు పెట్టు–కున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి వంటి సినిమా రాబోతోందని అభిమానులు భావిస్తున్నారు. సోషియో ఫాంటాసి కథ నేపథ్యం కావడంతో గ్రాఫిక్స్ వర్క్ డీలే అవడంతో విశ్వంభర రిలీజ్ డేట్ ఎప్పుడనేది క్లారిటీ లేదు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో కూడా రిలీజ్ డేట్ వేయలేదు మేకర్స్.





# రవితేజ 'మాస్ జాతర' నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్

మాస్ మహరాజా రవితేజ హిట్టు కొట్టి చాలా కాలమవుతుంది. అప్పుడెప్పుడో ధమాకాతో హిట్టు అందుకున్న ఈ మాస్ హీరో ఆ తర్వాత మళ్లీ విజయం చూడలేదు. గతేడాది వచ్చిన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు పరాజయం అందుకున్నాయి. దీంతో ఎలాగైన హిట్టు కొట్టాలనే కసి మీదా ఉన్నాడు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.

# కథాబలం లేకుండా కామెడీ..చేయాలనుకున్నారు

**● తికమక పెటించిన జాక్**

సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులు నటించిన జాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు– కట్టి 'జాక్ – కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారన్నదే ముఖ్యం. పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫ్లై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు. తనలాగే 'రా' విభాగంలో చేరాలనుకున్న ఐపీఎస్ అధికారి రంగనాథ్‌తో కలిసి పొంచి ఉన్న ఉగ్ర ముప్పుని పసిగట్టి, వాళ్లని పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. మరి ఉగ్రవాదుల పన్నాగాన్ని జాక్ తిప్పికొట్టాడా?'రా'లో అతనికి ఉద్యోగం వచ్చిందా లేదా అన్నదే చిత్రకథ. దేశానికి ముందుంటూ శత్రువుల కుట్రల నుంచి కంటికి రెప్పలా కాపాడేదే 'రా' ..అంటూ ఆ విభాగం ఎంత కీలకమైందో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. అలాంటి కీలక




విభాగం ఎంత పకడ్బందీగా పనిచేస్తుందో.. దేశభద్రత, ప్రతిష్టకి సంబంధించిన ఆ వ్యవహారాలు ఎంత సీరియస్‌గా సాగుతుంటాయో ఊహించుకోవచ్చు. అలాంటి నేపథ్యాన్ని 'ఫన్' కోణంలో ఆవిష్కరించాలని ఎవరైనా అనుకుంటారా? కానీ, ఆ అవసరం బలంగా పడినట్టుంది దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌కు. 'టిల్లు స్క్వేర్' తర్వాత సిద్ధు జొన్నలగడ్డ చేసిన చిత్రమిది. టిల్లులా ఫన్ పంచుతాడనే అంచనాలతో ప్రేక్షకులు వస్తే? ఆ అంచనాకి తగ్గట్టుగా హీరో అల్లరి చేయకపోతే ప్రేక్షకులు నిరుత్సాహపడతారేమోననే సందేహాలు బలంగా వెంటాడినట్టు–న్నాయి. అందుకే సన్నివేశాల్ని టిల్లు ఇమేజ్‌కు అనుగుణంగా మార్చేసి, 'రా' విభాగంలోకి తీసుకెళ్లి అల్లరి చేయించాడు. ఎదురుగా ఉన్నది ఉగ్రవాదులైనా, రా అధికారులైనా ఇంకెవరైనా సరే ఓ ఆట ఆడుకుంటూ ఉంటాడు జాక్. ఐపీఎస్‌గా పనిచేస్తున్న రంగా దగ్గరికి వెళ్లి 'నువ్వూ, నేను రా ఏజెంట్స్, మనం ఓ మిషన్‌లో భాగంగా పనిచేస్తున్నామని తన చుట్టూ తిప్పుకొంటాడు హీరో. పోనీ, ఇంతా చేసి కడుపుబ్బా నవ్వించారా అంటే అదీ లేదు. అటు– 'రా' విభాగంలో కనిపించే సీరియస్‌నెస్ లేక, ఇటు– జాక్ చేసిన అల్లరి టిల్లు తరహాలో ఫన్ పంచలేక... సినిమా రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. జోక్ కాదు ఫన్ అనే ఓ మాట ఈ సినిమాలో ఓ చోట వినిపిస్తుంది. కానీ, 'రా' నేపథ్యాన్ని, రా ఏజెంట్స్‌ని చూపించిన తీరు చూస్తే ఇదంతా ఓ పెద్ద జోక్ అనిపించక మానదు. హీరో పాత్ర, ఫిలాసఫీ విషయంలో మాత్రం బొమ్మరిల్లు భాస్కర్ మార్క్ కనిపిస్తుంది. ప్రథమార్థం పర్వాలేదనిపించినా, ద్వితీయార్థం లో విషయమేమీ లేదు. నేపాల్‌కి మారిన కథ ఏ దశలోనూ ఆసక్తిని రేకెత్తించదు. చాలా వరకూ సన్నివేశాలు ఊహకు అందేలా సాగుతుంటాయి. పతాక సన్నివేశాలు తేలిపోయాయి.